Vol/సంపుటి: 1 | No./సంచిక: 336 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in గురువారం, 06 జూలై 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag




# బీఆర్ఎస్‌కు లాభమా?

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి నియామకంపై అనుమానం!

రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసిన బండి సంజయ్

ఎన్నికల టైంలో మార్పుపై నిరసనలు

అధ్యక్ష బాధ్యతలపై కిషన్‌రెడ్డి అసంతృప్తి?

హైదరాబాద్ చేరుకున్న కిషన్‌రెడ్డి

మోడీ వరంగల్ సభకు ఏర్పాట్లపై ముఖ్య నేతలతో భేటీ

**హైదరాబాద్ జూలై 5 (యదార్థవాది)**

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ ను దించేసిన అధినాయకత్వం కిషన్ రెడ్డికి వగ్గాలు అప్పగించడంతో రాష్ట్ర బిజెపిలో కుతకుతలు మొదలయ్యాయి. మంచిగా పనిచేస్తున్నారని కితాబునం ఇస్తూనే ఎందుకు దించేశారో అర్థం కావడం లేదని బండి సంజయ్ ఆవేదన చెందారు. మరో నాలుగైదు . ఎన్నికలు జరగనున్నాయన్న టైంలో బీజేపీ అనూహ్యమైన నిర్ణయం తీసుకుంది. బండి సంజయ్ ను తప్పించి కిషన్ రెడ్డికి వగ్గాలు అప్పగించింది. దీనిపై బీజేపీ నాయకులే బహిరంగ విమర్శలు చేస్తున్నారు. బండి సంజయ్ సహా కొందరు సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధ్యక్ష బాధ్యతలపై కిషన్ రెడ్డి ఇంత వరకు స్పందించలేదు. ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్న ఆయన కేబినెట్ మీటింగ్ కి కూడా హాజరుకాలేదు. ఆయన రాజీనామా చేశారని కొందరు చేయబోతున్నారని మరికొందరు చెబుతున్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి మార్పు అందర్నీ షాక్కి గణి చేసింది. బండి సంజయ్ ను తప్పిస్తారంటూ ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇవన్నీ పుకార్లు అంటూ కేంద్ర అగ్రనాయకుల నుంచి రాష్ట్ర నాయకుల వరకు అంతా ఖండించారు. బండి సంజయ్ ఆధ్వర్యంలోనే ఎన్నికలను వేస్ చేయబోతున్నట్టు వదే వదే చెబుతూ వచ్చారు. బిఆర్ఎస్ ను దీటుగా ఎదుర్కొని పార్టీని వరుగులు పెట్టించిన వ్యక్తిని కాకుండా కిషన్ రెడ్డిని నియమించడం సరికాదని చాలా మంది బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. బీఆర్ఎస్ బీజేపీకి సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే ప్రత్యర్మల విమర్శలకు బలమిచ్చారని అంటున్నారు. ఆయనతో బీజేపీ అధికారంలోకి రావడం సాధ్యం కాదని చాలమంది అభిప్రాయపడుతున్నారు. కిషన్ రెడ్డి వ్యతిరేక వర్గం అభిప్రాయం అలా ఉంటే ఆయన సన్నిహితులు మరో వాదన వినిపిస్తున్నారు. కేంద్రమంత్రి పదవి వదులుకొని మళ్లీ రాష్ట్ర అధ్యక్షుడిగా చేయడం కిషన్ రెడ్డికి కూడా ఇష్టం లేదని అంటున్నారు. ఆయన దృష్టి జాతీయ రాజ

మిగతా 2లో..

# ముగిసిన జగన్ ఢిల్లీ పర్యటన

## ప్రధాని, అమిత్ షాలతో సుదీర్ఘ చర్చ




**న్యూఢిల్లీ, (యదార్థవాది)**

ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజిబిజిగా ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సీఎం జగన్ సమావేశం ముగిసింది. పలు కీలక అంశాలపై మోదీతో జగన్ సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. మోదీతో జగన్ దాదాపు గంటకు పైగా సమావేశమయ్యారు.రాష్ట్ర ప్రయోజనాల కోసమే ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ వెళ్తున్నారని వైసీపీ వర్గాలు

మిగతా 2లో..

# కాజీపేట, కరీంనగర్ కొత్త రైల్వేలైన్‌ను నిర్మించాలి

## కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు బండి విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, (యదార్థవాది)**

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ భేటీ అయ్యారు. దిల్లీలో ఉన్న బండి సంజయ్ అశ్విని వైష్ణవ్ కార్యాలయానికి వెళ్లి కాజీపేట (హసన్‌పర్తి) నుంచి కరీంనగర్‌కు కొత్త రైల్వే లైన్ నిర్మించాలని కోరారు.ఈనెల 8న వరంగల్‌లో కాజీపేట వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, పీవోహెచ్‌కు సంబంధించి భూమి పూజ చేస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై అశ్విని వైష్ణవ్.. బండి సంజయ్‌తో చర్చించారు. కాజీపేట నుంచి కరీంనగర్‌కు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి సత్వర చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ కోరారు. సానుకూలంగా స్పందించిన అశ్విని వైష్ణవ్ వెంటనే ప్రాజెక్టు సమగ్ర నివేదికను తెప్పించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సబంధిత అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో బండి సంజయ్‌తో పాటు కేంద్ర జలవనరుల శాఖ సలహాదారు వెదిరే శ్రీరాం, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప పాల్గొన్నారు.

# పౌరభాగస్వామ్యంతోనే పట్టణాల అభివృద్ధి సాధ్యం

## మంత్రి కేటీఆర్



**హైదరాబాద్ - (యదార్థవాది) ప్రతినిధి**

రాష్ట్రం ఏర్పడి పదో సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా ఈసారి పురపాలక శాఖ దశాబ్ది నివేదికను విడుదల చేశామని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇది చాలా సమగ్రమైన నివేదిక అని పేర్కొన్నారు. పారదర్శకత, జవాబుదారితనం లక్ష్యంగా దశాబ్ది నివేదిక ఉందన్నారు. పురపాలిక శాఖ దశాబ్ది నివేదికను మంత్రి కేటీఆర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. 2014 నుంచి పట్టణాల అభివృద్ధిపై ప్రతి ఏటా జూన్‌లో వార్షిక ప్రగతి నివేదికను విడుదల చేస్తున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ దశాబ్ది నివేదికలో 2014 నుంచి సాధించిన ప్రగతిని పొందుపరిచామన్నారు. 26 మున్సిపాలిటీలకు కేంద్రం అవార్డులు ఇచ్చింది. కొత్త పురపాలక చట్టం తెచ్చిన సీఎం కేసీఆర్‌దే ఈ ఘనత అని తెలిపారు. తొమ్మిదేండ్లలో పురపాలక శాఖ ద్వారా రూ. 1.21 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ పదేండ్లలో 462 శాతం ఎక్కువ ఖర్చు చేశామని తెలిపారు. ఈ పదేండ్లలో చట్టబద్ధంగా రావాల్సింది తప్ప కేంద్రం రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదు అని పేర్కొన్నారు. ఏ రంగం తీసుకున్నా గతంలో కంటే అనేక రెట్లు ఎక్కువ ఖర్చు చేశామని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన వృద్ధి సాధించాం. ఈ పదేండ్లలో గణనీయమైన, గుణాత్మకమైన తేడా కనిపిస్తుందన్నారు కేటీఆర్.నగర అభివృద్ధి కోసం అనేక ఎస్‌పీవీలు ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు. ఎస్ఆర్‌డీపీ ద్వారా 35 వరకు ఫ్లై ఓవర్లు నిర్మించామని గుర్తు చేశారు. ఉప్పల్, అంబర్‌పేట ఫ్లై ఓవర్లను జాతీయ హైవే సంస్థ పూర్తి చేయలేకపోతుందన్నారు. తాము 35 ఫ్లై ఓవర్లు పూర్తి చేస్తే, వాళ్లు 2 కూడా చేయలేకపోతున్నారు. హైదరాబాద్‌లో ప్రధాన రహదారుల నాణ్యత పెరిగిందని కేటీఆర్ తెలిపారు.వరద ఇబ్బందులను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. చెరువుల సుందరీకరణను పెద్ద ఎత్తున చేపట్టాం. ఎస్ఎన్‌డీపీ కింద నాలాలను అభివృద్ధి చేస్తున్నాం. 150 కాలనీలు గతంలో ముంపు వల్ల ఇబ్బంది పడేవి. ఎస్ఎన్డీపీ వల్ల ఈ ముంపు బాధ తప్పింది. హైదరాబాద్ చుట్టూ ఉన్న మున్సిపాలిటీల్లో రూ. 238 కోట్లతో 19 పనులు చేపట్టాం. ఏడు పనులు పూర్తయ్యాయి. మిగతావి కూడా పూర్తి చేశాం. హైదరాబాద్ నగరంలో 2050 నాటికి తాగునీటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఓఆర్ఆర్ పరిధిలో కూడా నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని కేటీఆర్ తెలిపారు. సెప్టెంబర్ నాటికి ఎస్‌టీపీలు పూర్తి చేస్తామన్నారు కేటీఆర్. తడి చెత్త నుంచి ఎరువులు తయారు చేస్తున్నాం. అన్ని పట్టణాల్లో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నాం. అన్ని పట్టణాల్లో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు నిర్మిస్తున్నాం. ఇప్పటికే పలు చోట్ల ఈ మార్కెట్లు అందుబాటులోకి వచ్చాయని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న గ్రోత్.. దేశంలో ఏ నగరంలోనూ లేదు : మంత్రి కేటీఆర్ రిసోర్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా హైదరాబాద్ ఎదిగిందని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రపంచంతో పోటీపడే సత్తా మనకు ఉందని చెప్పారు. ట్యాలెంట్ ఉన్న పిల్లలకు మనదేశంలో కొరతలేదని తెలిపారు. హైదరాబాద్ నానక్‌రాంగూడలో సెల్లాంటిస్ డిజిటల్ హబ్‌ను , రైట్ సాఫ్ట్‌వేర్ ఆఫీస్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆటోమొబైల్

మిగతా 2లో..




# రాష్ట్రంలో మరో 8 కొత్త మెడికల్ కాలేజీలు

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్ - (యదార్థవాది) ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 8 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మంజూరు చేసింది. జోగులాంబ గద్వాల్, నారాయణ్ పేట్, ములుగు, వరంగల్, మెదక్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల్లో కాలేజీలకు అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ అని సీఎం కేసీఆర్ అనుకున్న లక్ష్యం నెరవేరిందని మంత్రి హరీష్ రావు అన్నారు. జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ కలిగిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించబోతుందని తెలిపారు. ఈ అరుదైన రికార్డును తెలంగాణ సొంతం చేసుకుంటుందని తెలిపారు.ఈ 9 ఏండ్ల కాలంలో 29 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిందని హరీష్ రావు చెప్పారు. మెడికల్ కాలేజీల ఏర్పాటుతో రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్లు 10 వేలకు చేరువ కానున్నాయని మంత్రి హరీష్ రావు అన్నారు.. మారుమూల ప్రాంతాలకు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువయ్యాయి. స్థానికంగా ఉంటూనే ఎంబీబీఎస్ చదివేందుకు అవకాశాలు పెరిగాయి. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన వైద్య విద్య విప్లవమిది అని మంత్రి కొనియాడారు.

# రాజగోపాల్‌రెడ్డికి కీలక పదవి

## పార్టీ మార్పు వేళ నియమించిన బీజేపీ



**హైదరాబాద్ - (యదార్థవాది) ప్రతినిధి**

బీజేపీ సంస్థాగత మార్పుల్లో భాగంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కీలక పదవి దక్కింది. ఆయనకు జాతీయ కార్యవర్గంలో చోటు దక్కింది. ఆయనను బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.తక్షణమే ఆదేశాలు అమల్లోకి వస్తాయని ప్రకటించింది. ప్రస్తుతం తెలంగాణ నుంచి విజయశాంతి, వివేక్ వెంకటస్వామి లాంటి ముఖ్య నేతలు జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. కాగా ఇప్పటికే ప్రస్తుత కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, హుజూరాబాద్ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్ గా నియమించింది.

